# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

బుధవారం 8 జనవరి 2025 : పేజీలు 8


## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పనులు

**- టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు ఎన్డీఏ కూటమి నాయకులుకు లీడర్లకు మీడియా మిత్రులకు అందరికి నమస్కారం గత ప్రభుత్వంలో ఏఒక్క అభివృద్ధి కుడా సక్రమంగా జరగలేదు కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ఆధ్వర్యంలో కూటమి నాయకులందరిని కలుపుకొని అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి, నాయకులందరూ కూడా అభివృద్ధి మా అజెండాగా పనిచేస్తున్నారు నియోజకవర్గంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా తమ సమస్యగా భావించి ఆదు కుంటున్నటువంటి కుటుంబం రూపనంద రెడ్డి ఫ్యామిలీ అయినటువంటి ఫ్యామిలీ మీద నిందలు వేయడం సమంజసం కాదు మూడు పార్టీలు కలిసి ఉన్నందువలన కార్యకర్తలలో చిన్న చిన్న సమస్యలు ఉండడం సహజం టెండర్ లో చిన్న చిన్న తప్పులు వలన తిరస్కరించడం జరిగినది అధికారులు చిత్తశుద్ధితో టెండర్ రద్దు చేయడం జరిగింది ఎవరో చెబితే రద్దు చేశారనిచెప్పడం సమంజసం కాదు నియోజకవర్గంలో కోట్లల్లో పనులు జరుగుతున్నాయి ఎక్కడ చిన్న అవినీతి జరిగినట్టు లేదు మిగతా 2లో

## ఉత్సవాల పేరుతో విద్యార్థులచే అక్రమ వసూళ్లు

**- అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అవినీతి అక్రమాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం**

**- చెరువులో కాలేజ్, చెరువు తొట్టెలో రోడ్డు, పిల్లల దగ్గర వసూళ్లు**

**- సక్రమమైన పనులకు అక్రమార్జన వాడకూడదా ఏంది ?**

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్**

**రాజంపేట, మేజర్ న్యూస్:** సిల్వర్ జూబ్లీ ఉత్సవాల పేరుతో విద్యార్థుల దగ్గర బలవంతంగా డబ్బులు రాబట్టడం దారుణమని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల పేరుతో ఒక్కో విద్యార్థి నుండి 500 రూపాయలు డబ్బులు రాబట్టడం దారుణం అన్నారు.అదే విధంగా ఆయన మాట్లాడుతూ మీ కళాశాల పేరు కోసం విద్యార్థుల దగ్గర డబ్బులు మిగతా 2లో






# సెల్యూట్ పోలీస్

**-నాలుగో సింహానికి అష్ట కష్టాలు**

**-ప్రతి క్షణం ప్రజా భద్రత**

**-ఉద్యోగాలలో అనేక ఒడుదుడుకులు -ఒత్తిడితో విధులలోనే కుప్పకులుతున్న ఖాకీలు,,,**

**పోలీస్ అంటే చాలా మంది భయపడుతుంటారు. ఇప్పటికీ చాలా మంది పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేయాలంటే భయపడిపోతారు. అయితే ప్రజల కోసం విధులు నిర్వహిస్తూ, కొన్ని కొన్ని సార్లు శాంతిభద్రతలు కాపాడాలని ఉద్దేశంతో పోలీసులు కొంచెం కటువుగా వ్యవహరించడం మామూలే. అయితే చూడడానికి నాలుగో సింహంలో గంభీరంగా ఉన్న పోలీసులు కూడా చాలామంది మంచి సేవలు అందించారు. మరి నాణ్యానికి ఒక వైపే చూస్తున్న ప్రజలు పోలీసు వారి జీవితాలలో, ఉద్యోగాలలో ఉన్న మరో కోణం కనిపించదు.**





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**


కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపాలైతే కనిపించనీ ఆ నాలుగో సింహమే రా పోలీస్ అంటూ ఓ సినిమాలో ఉన్న ఈ డైలాగ్ పోలీస్ గొప్పతనాన్ని చాటుతుంది. 24 గంటలు ప్రజల సంరక్షణ ధ్యేయంగా పనిచేసే ఏకైక వ్యవస్థ పోలీస్ వ్యవస్థ. తన వాళ్లకు ఏమైనా సరే ఇతరుల సాయం తీసుకుని పనులు చేస్తుంటారు. ప్రజలకు కష్టం వస్తే మాత్రం క్షణం కూడా ఆలోచించకుండా ముందుండే వారే పోలీసులు. దేశం పైకి దండెత్తి యుద్ధానికి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని మిగతా 2లో

## నకిలీ బంగారంతో జువెలరీ యజమానికి బురిడీ

**-రాజంపేట పట్టణంలోని ఒక జ్యువెలరీ షాప్‌లో నకిలీ బంగారాన్ని ఇచ్చి, ఒక లక్ష 75 వేల రూపాయలు**

**-అసలు బంగారాన్నికి మార్పిడి చేసుకొని జూలరీ షాప్ యజమానిని ఇద్దరు టక్కరి మహిళలు బురిడీ కొట్టించారు**





**రాజంపేట మేజర్ న్యూస్:**రాజంపేట పట్టణం గాంధీ బొమ్మ సమీపంలోని ఏకే జువెలరీ షాప్ లో ఇద్దరు టక్కరి మహిళలు నకిలీ బంగారాన్ని ఇచ్చి అసలు బంగారాన్ని కొని యజమాని ఇబ్రహీంను బురిడీ కొట్టించారు. జువెలరీ షాప్‌కు వచ్చిన ఇద్దరు మహిళలు అసలు బంగారానికి దీటుగా ఉన్న నకిలీ బంగారాన్నీ నమ్మకంగా బేరం పెట్టారు.ఇందుకు ప్రతిఫలంగా దుకాణంలో ఉన్న ఒక లక్షా 75 వేల విలువ చేసే బంగారు నగలు కొనుగోలు చేసి అక్కడి నుంచి చల్లగా జారుకున్నారు. వారు వెళ్ళిపోయిన తర్వాత మిగతా 2లో

## భూ సమస్యల పరిష్కారానికి

# రెవెన్యూ సదస్సులు

**-అధికారులు భూ సమస్యలు నిర్లక్ష్యం చేయరాదు..**

**-ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి**





**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పుల్లంపేట, పెనగలూరు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు మండలాల పంచాయతీలలో వేరువేరుగా రెవెన్యూ సదస్సులకు కుడా చైర్మన్, రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు అరవ శ్రీధర్, యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరయ్యారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు అక్కడికక్కడే పరిష్కార మార్గాలను చూపారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలోని నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని, భూ సమస్యల మిగతా 2లో

## తల్లీకూతుర్ని చంపిన కసాయి

**– భార్య కూతురిని అతి దారుణంగా నరికి చంపిన కసాయి భర్త, కసాయి తండ్రి**

**తొండూరు క్రైమ్ మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం తేలూరు తుమ్మలపల్లి లో మంగళవారం ఒక కుటుంబంలో భార్య కూతురుని అతి దారుణంగా నరికి చంపిన కసాయి భర్త, కసాయి తండ్రి చంపిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాలకు వెళితే.. మతిస్థిమితం లేక భార్య, కుమార్తెను భర్త హత్య చేయడం జరిగిందని, తొండూరు మండలం తుమ్మల పల్లెకు చెందిన శ్రీలక్ష్మి అంగన్వాడి కేంద్రంలో సహాయకురాలిగా పనిచేస్తుంది. కుమార్తె మిగతా 2లో





## ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### - అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు.సమస్యల పరిష్కారానికి ప్రజలు మంగళవారం పెద్దఎత్తున ఎమ్మెల్యే నివాసం వద్దకు చేరుకుని అర్జీలను అందజేశారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి ఎమ్మెల్యే వాటిని నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధ్యమైన మేర చిన్నచిన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే కూటమి నాయకుల సహకారంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రజల సంతోషిస్తారన్నారు.గత ప్రభుత్వ చేతగాని విధానాల వల్ల రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని,వాటిని చక్కదిద్దే చర్యలు తీసుకుంటున్నామన్నారు.నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా,అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి





**నందలూరు మేజర్ న్యూస్:** రాబోయే పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని నందలూరు మండల విద్యాశాఖాధికారి 1.ఎల్. నాగయ్య, మరియు 2 .సీ .ఆర్. అనంతకృష్ణ, హెడ్ మాస్టర్ ఎన్. శ్రీనివాసులు, అసిస్టెంట్ హెడ్ మాస్టర్ షేక్ రౌఫ్ బాష కోరారు. మంగళ వారం స్థానిక మండల కేంద్రం లోని నందలూరు హై స్కూల్ లో ప్రభుత్వం వారు విద్యార్థుల కోసం తయారు చేసిన పదవ తరగతి స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్న పత్రాలను వీరు ఆవిష్కరించారు.ఈ సందర్బంగా వీరు మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ మెటీరియల్ అందజేసినట్లు తెలిపారు.కావున ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం తర్ఫీదు యిచ్చి వంద శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పనులు

**మొదటి పేజీ తరువాయి....**ఏఒక్క అధికారినైనా బెదిరించినట్టు ఎవరైనా ఫిర్యాదు చేసినారా చేయలేదే కూటమి ప్రభుత్వం వలన కొందరు కార్యకర్తలకు అన్యాయం జరిగినట్లు అనిపించవచ్చు కానీ అది కూడా జరగకుండా సంక్రాంతి తరువాత నియోజకవర్గంలోని 102 పంచాయతీలకు టిడిపి ఇన్చార్జ్ ఎమ్మెల్యే మరియు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పంచాయతీల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తలు గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నాము ఏ ఒక్క కార్యకర్తలను వదులుకోము వ్యక్తిగత విమర్శలు చేస్తే అంతకు రెటింపు ఉత్సాహంతో అభివృద్ధిపై దృష్టి పెడతాము అంతేగాని తాటాకు చప్పులకు భయపడము సీఎం చంద్రబాబు నాయుడు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఆదేశాలు మేరకు నడుచుకోవడమే మా అజెండా ప్రతికార్యకర్తను గుర్తుపెట్టుకుంటాం ప్రతి కార్యకర్తను ఆదుకుంటాం తెలుగుదేశం పార్టీలో ఉన్నటువంటి ఏ ఒక్క కార్యకర్తకు అన్యాయం జరిగిన వచ్చి నన్ను అడగండి కార్యకర్తకు ఏమి చేయాలా అనేది నేను కచ్చితంగా వారికి న్యాయమే చేస్తాను పార్టీని ఎలా బలపరచాలో ప్రతి ఒక్క కార్యకర్త సలహాలు ఇవ్వండి యన్ డి ఎ కూటమి తరపున వ్యక్తిగతంగా ఇది నా అభిప్రాయం దయచేసి తప్పుగా భావించకండి ఆకేపాటి ప్రతాప్ రెడ్డి తెలుగుదేశం నాయకుడు నాగవరం.

## నకిలీ బంగారంతో జువెలరీ యజమానికి బురిడీ

**మొదటి పేజీ తరువాయి....**బంగారాన్ని మరింత క్షుణ్ణంగా పరిశీలించిన యజమాని ఇబ్రహీం




అది నకిలీ బంగారం అని తేలడంతో లబోదిబో మన్నాడు.ఘటన జరిగి రెండు రోజులైనా సమస్యకు పరిష్కారం దొరకపోవడంతో మంగళవారం పోలీసులు ఆశ్రయించారు. దుకాణంలో ఉన్న సిసి ఫుటేజ్ ఆధారంగా ఇద్దరు మహిళల కోసం గాలిస్తున్నారు.

## తల్లీకూతుర్ని చంపిన కసాయి

**మొదటి పేజీ తరువాయి....**గంగోత్రి ఎనిమిదో తరగతి చదువుతుంది. భర్త గంగాధర్ కి మతిస్థిమిత లేదు, ఎప్పుడు మద్యం తాగుతూ ఉంటాడు. సోమవారం రాత్రి భార్య, కుమార్తె నిద్రిస్తున్న సమయంలో కొడవలితో వారిపై దాడి చేసి హత్య చేశాడు. మంగళవారం శ్రీలక్ష్మి విధిలోకి రాకపోవడంతో అంగన్వాడి కార్యకర్త చరవాణి ద్వారా ప్రయత్నించారు. సమయంలో భర్త గంగాధర్ రెడ్డి ఫోన్ ఎత్తి నా భార్యను చంపేశానంటూ సమాధానం ఇచ్చాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటన స్థలికి చేరుకొని విచారణ చేపట్టిన పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ. విచారణలో అసలు విషయాలు తెలియగానే హత్యకు గల కారణాలను పూర్తిస్థాయిలో వెల్లడిస్తామని, గంగాధరను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.

## ఉత్సవాల పేరుతో విద్యార్థులచే అక్రమ వసూళ్లు

**మొదటి పేజీ తరువాయి....**రాబట్టి మీరు సంబరాలు చేసుకుంటారా సక్రమమైన పనులకు మీ అక్రమార్జన వాడకూడదా ఏంది అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల ఫీజులు ఆలస్యమైతే ఒప్పుకొని మీకు వాళ్లతో మీ ప్రోగ్రామ్లకు డబ్బులు వసూలు చేయడానికి సిగ్గు లేదా అని రేవూరి వేణుగోపాల్ ప్రశ్నించారు. ఎంతటి దౌర్భాగ్యం అంటే జిరాక్స్ కూడా కళాశాలలోనే చేయించుకోవాలని కండిషన్ పెట్టి బయట అంగళ్లు పెట్టుకుని బతికే వారి కడుపు కొట్టిన మీరు మీ ఉత్సవాల ఖర్చు పెట్టుకోలేరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.చెరువులో కళాశాల,చెరువు తొట్టెలో రోడ్లు,పిల్లల దగ్గర అక్రమ వసూలు మరెన్నో అక్రమాలు ఉన్నాయని, పన్నులు సైతం ప్రభుత్వానికి ఎగ్గొట్టి,సిల్వర్ జూబ్లీ సంబరాలు చేయడానికి సిగ్గుందా అని ప్రశ్నించారు. అన్నమాచార్య అవినీతి అక్రమాలపై గవర్నర్ బండారు దత్తాత్రేయకి వినతి పత్రం అందిస్తామని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**మొదటి పేజీ తరువాయి....**పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందనీ ,రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ,ప్రతి అధికారి రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై చిత్తశుద్ధితో భూ సమస్యలు పరిష్కరించాలనీ, రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలనీ .ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా



రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలనీ, రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అందులో భాగంగానే ఈరోజు పుల్లంపేట మండలం ఎస్ ఆర్ పాలెం గ్రామం,పెనగలూరు మండలం సింగనమల గ్రామం, ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు, కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామాలలో రెవెన్యూ సదస్సుకు హాజరయ్యామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సెల్యూట్ పోలీస్...

**మొదటి పేజీ తరువాయి....**కాపాడేవారు సైనికులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి ప్రజల భద్రతకు భరోషాను కల్పిస్తూ సామాజిక ఆస్తులను సంరక్షించే వాడే పోలీస్. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమైనది. ఒంటిపై పోలీసు యూనిఫామ్, తలపై టోపే ఆ టోపీ పై మూడు సింహాలు చేతిలో లాటి ఈ ఆకారంలో మన కళ్ళ ఎదుటకు నడిసొచ్చే న్యాయమే పోలీస్. అంతర్గత శత్రువుల నుంచి కాపాడి ప్రజలకు భద్రత భరోసా ఇస్తున్నారు. పోలీసులు ఉగ్రవాదులు ముష్కరుల దాడి నుంచి దేశాన్ని రక్షించడం అసాంఘిక శక్తుల ఆట కట్టించడం ప్రజల మాన ప్రాణాలను కాపాడటంలో వారు చేసే సేవలు ఎనలేనివి. సమాజంలో ఒక్క రోజు పోలీసులు లేకపోతే సమాజం ఏమవుతుందో ఎన్ని దారుణాలు జరుగుతాయో ఎంత అల్ల కల్లోలమవుతుందో, అసాంఘిక శక్తులు ఎంత రెచ్చిపోతాయో ఊహించలేం. అటువంటి పరిస్థితుల్లో నువ్వే దిక్కని దేవుణ్ణి వేడుకుంటే ఆ దేవుడు సైతం పంపేది కూడా ఈ పోలీసునే. అలాంటి అసాంఘిక శక్తుల నుండి సమాజాన్ని కాపాడే పోలీస్ కు రక్షణ ఎక్కడ ఉంది. గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రపంచ దేశాలను గడగడలాడించిన కరోనా మహమ్మారి ప్రపంచాన్నంతా ఏ విధంగా ఇబ్బందులకు గురిచేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి సమయంలో కూడా తమ కుటుంబాలను తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఎంతోమంది పోలీసులు విధులు నిర్వహించి తమ ప్రాణాలను సైతం వదిలేసిన సంఘటనలు లేక పోలేదు. రాజకీయ పార్టీల నాయకుల సభలకు సమావేశాలకు బందోబస్తులకు వెళ్లి ఎంతోమంది ప్రాణాలను విడిచారు. ఒకవైపు డ్యూటీ వత్తిల్లు, మరోవైపు రాజకీయ నాయకుల వత్తిల్లు తట్టుకోలేక ఎంతోమంది పోలీసులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా లేకపోనూ లేదు. చాలీ చాలని వేతనాలతో కొంతమంది ఉంటే సమయానికి వేతనాలు అందక కుటుంబ బాధ్యతలు బరువును మోస్తూ, మరి కొంతమంది పోలీసులు అనేక రోగాల బారిన పడి అర్ధాంతరంగా ప్రాణాలు విడుస్తున్నారు.

మనకోసం మన భద్రత కోసం మన ప్రాణ ఆస్తుల భద్రత కోసం ఎంతోమంది పోలీసులు విధులు నిర్వహిస్తుంటే సమాజానికి మాత్రం పోలీసు ఎప్పుడూ లోకువే ఎండనక వాననక ఎంతోమంది పోలీసులు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద డ్యూటీలు చేస్తూ వడదెబ్బ వంటి వాటితో ఎంతోమంది మృతి చెందిన సంఘటనలు కోకోల్లలు. డిగ్రీలు చదివి ఉన్నతమైన ఉద్యోగం చేస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకొని సమాజానికి తన వంతు ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పోలీసు ఉద్యోగాన్ని ఎంచుకున్న వాళ్ళు కొందరైతే, కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా పోలీస్ ఉద్యోగాన్ని ఎంచుకున్న వాళ్ళు మరి కొందరు ఏ ఉద్దేశంతో అయినా సరే పోలీస్ ఉద్యోగంలో చేరితే వారు నిజాయితీగా ఉన్న ఆక్రమంగా ఉన్న వారిపై సమాజానికి ఎప్పుడూ చిన్న చూపే. మహిళలు సైతం ముక్కు పచ్చలారని పిల్లలను కూడా వదిలేసి మనకోసం మన భద్రత కోసం పోలీస్ ఉద్యోగం చేస్తుంటే వారికి కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా తిట్టరాని తిట్లు తిడుతూ సమాజం వారిని ఎప్పుడూ చులకనగానే చూస్తుంది. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అర్ధరాత్రి అయినా సరే ప్రమాద స్థలం వద్దకు 108 వాహనం కంటే ముందుగా చేరుకునే వాడే పోలీస్. ఏదేమైనా పోలీసు గురించి ఎంత చెప్పినా తక్కువే, నీతి నిజాయితీతో నియమ నిబంధనల తో సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో విధులు నిర్వహిస్తున్న ప్రతి పోలీస్ అన్నలు అందరికీ సలాం.

## ప్రభుత్వాలు మారుతున్న మా సమస్యలు పరిష్కారం కావా...

**-ఎండియూ వాహనాల ద్వారా సరఫరా కాని బియ్యం**

**-ఐదు కిలోమీటర్లు వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్న గ్రామస్తులు**

**చిట్వేలి మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ అవుతున్న బియ్యం గత ప్రభుత్వం ఎండీయూ వాహనాలను నియమించి ఇంటింటికి బియ్యం సరఫరా చేయాలని సంకల్పించి అడుగులు వేసి బియ్యం సరఫరా చేశారుప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని కొనసాగిస్తూ ఉండడం హర్షించదగ్గ పరిణామమే అయినప్పటికీ చిట్వేలి మండలం అనుంపల్లి గ్రామ ప్రజలు చేసుకున్న దురదృష్టం ఏమో తెలియదు కానీ ఎండియు వాహనాల ద్వారా అక్కడ బియ్యం పంపిణీ నిలిపివేయడంతో వారు దాదాపు 5 కిలోమీటర్ల ప్రయాణించి బియ్యం తెచ్చుకుంటున్నారు ప్రత్యేకంగా ఆటోలులోను ద్విచక్ర వాహనాల ద్వారా బియ్యం తెచ్చుకోవడం వారు వంతు అవుతున్నది దాదాపు రెండు సంవత్సరాలు కాలం నుంచి అక్కడ ఎండి యు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ జరగకపోగా సమస్య పైన అధికారులు దృష్టి పెట్టకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తున్నారు ప్రజా సమస్యలు పై దృష్టి పెట్టవలసిన అవసరం అధికారులకు ఉందో లేదో అర్థం కావడం లేదు అని అనేకసార్లు అధికారులు దృష్టికి సమస్య తీసుకు వెళ్లినప్పటికీ నవ్విపోదురు గాక నాకేంటి అని చందాగా ఉన్నారే తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండలంలో దాదాపు అనేక గ్రామాలలో వాహనాల ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్నప్పటికీ రాజుగుంట చెర్లోపల్లి అనంపల్లిమైలుపల్లి మాలే మరపురము ఇంకా చాలా గ్రామాలలో వాహనాల ద్వారా పంపిణీ కావడం లేదు తక్షణమే మండల స్థాయి అధికారులు జోక్యం చేసుకొని సమస్యను జిల్లా స్థాయి ఎన్నిక అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని లేని పరిస్థితులలో ప్రజా సమస్యల పరిష్కార నివేదిక లో జిల్లా కలెక్టర్ కు సమస్య సమర్పించుతామని అక్కడి ప్రజలు తెలియజేస్తున్నారు.

# జాతీయస్థాయి ఖురాస్ పోటీలలో శ్రీ నలంద విద్యార్థి విజయం



**సిద్ధవటం మేజర్‌న్యూస్** : 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఖురాస్ పోటీలలో శ్రీ నలంద విద్యార్థి విజయం సాధించారని పాఠశాల ఇన్చార్జి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాబు తెలిపారు.వీరు మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వం విద్యార్థులకు విద్యతోపాటు శారీరకంగా పిల్లల అభివృద్ధి చెందాలనే దృక్పథంతో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయి పోటీలలో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ పోటీలల్లో స్థానిక నలంద పాఠశాల నుండి 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 2వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయపూర్ లో నిర్వహించిన జాతీయస్థాయి ఖురాస్ పోటీలలో అండర్ 17 విభాగంలో 10వ తరగతికి చెందిన బాలుగారి శ్రీ శశాంక్ జాతియ స్థాయిలో తృతీయ బహుమతి సాధించారని వారు తెలిపారు.అండర్ 19 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శారద అలాగే అండర్ 17 స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి అరుణ కుమారి అలాగే స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుబ్బ రాజులు ,జిల్లా శిక్షకులు మురళీకృష్ణా రెడ్డి అభినందించారు. అలాగే ఈ విద్యార్థికి శిక్షకులుగా ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్ శిక్షణ అందించారని వారు తెలిపారు.ఈ విద్యార్థి ని మండల విద్యాశాఖ అధికారులు విలియం రాజు ,అరుణలు అలాగే పాఠశాల కరస్పాండెంట్ బాలు గారి వెంకటసుబ్బయ్య పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారని వారు తెలిపారు.

# సేవాగుణం,ఆదుకునే మనస్తత్వం కనుగొండ మద్దిరెడ్డి నైజం

**– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రేమ,ఆప్యాయత,సేవాగుణం కలబోస్తే కనుగొండ మద్దిరెడ్డి అని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబు నిచ్చారు. మంగళవారం బెంగళూరు రోడ్డులోని స్మైల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చిన్నారుల మధ్య మిత్రులు,శ్రేయోభిలాషులు సమక్షంలో మద్దిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పసుపులేటి చలపతి మద్దిరెడ్డికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ మల్లయ్యకొండ మాజీ చైర్మనుగా,మాజీ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అంతేకాకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణం,అందరినీ చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం ఆయన సొంతమని కొనియాడారు.తంబళ్లపల్లి,మదనపల్లి నియోజకవర్గాల్లో ఆయన అందరికీ సుపరిచితుడని,మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబంతో ఆయనకు మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే మద్దిరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపు కోవాలని,శేషజీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిం చారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.మస్తాన్ బోర్ వెల్స్ సుధా,బోయపాటి మురళి నాయుడు, కనుగొండ,బీవైఎస్ పునీత్,సాయిశేఖర్ రెడ్డి,కువైట్ మాధవరెడ్డి,టీచర్ మోహన్ రెడ్డి,భద్రా రెడ్డి,బుల్లెట్ షఫీ,మహమ్మద్ రఫీ,రైల్వే రమణ,ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి ఆరేటి వాసు,వార్డు మెంబర్ నాగరాజు, విశ్వనాథరాజు, శివారెడ్డి, వెంకటశివ స్మైల్ పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వీరాంజనేయ స్వామికి పూజలు

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరంగా పేరు ప్రఖ్యాతులు గడిచిన ఒంటిమిట్ట క్షేత్రంలో అతి పురాతనంగా చెరువు కట్టపై వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామికి ఆలయ అర్చకులు ఏలేశ్వరం .బాలగునాధ శర్మ( బాలు స్వామి) ఉభయ దారుల నేతృత్వంలో ఆకుపూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ మహా గణపతి పూజ, శ్రీ సూక్తం, పురుష సూక్త ప్రకారంగా శ్రీ వీరాంజనేయ స్వామివారికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె ,చక్కెరతో కలగలిపిన పంచామృత అభిషేకములు నిర్వహించి నూతన వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలంకరణలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారిని తమలపాకులతో సహస్రనామ, అష్టోత్తరాలతో కీర్తించి మహా నివేదన, మంగళ హారతి, మంత్రపుష్ప పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా శుక్రవారం 10వ తేదీన వైకుంఠ ఏకాదశి ఏకాదశి పర్వదిన సందర్భంగా మామిడి తోరణాలతో, అరటి పిలకలతో దేవాలయ అలంకరణ నిర్వహించి ప్రాతఃకాలంలో స్వామివారికి అభిషేక కార్యక్రమాలు, నూతన వస్త్రధారణ, పలు రకాల పుష్పాలంకరణ, భక్తులకు స్వామివారి దర్శన భాగ్య ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు మండల పురోహితులు, శ్రీ కోదండ రామస్వామి ఆలయ ఆస్థాన పురోహితుడు, వీరాంజనేయ స్వామి ఆలయ అర్చకులు అయిన ఏలేశ్వరం .గురుస్వామి శర్మ ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఐసిడిఎస్,సిడిపిఓ,ఏసిడిపిఓ దుర్భాషలాడటం వేధించిన అధికారులపై విచారణ జరపాలి

**సిఐటియు డిమాండ్**





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ఐసిడిఎస్, ప్రాజెక్టు, సిడిపిఓ, ఏసిడిపిఓ, అంగన్వాడి వర్కర్లను, ఆయాలను, దుర్భాసలాడడం, బెదిరించడం, అనవసరంగా మెమొలేవడం వలన అంగన్వాడి వర్కర్లు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తక్షణం విచారం జరిపి చర్యలు తీసుకోవాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్, ప్రాజెక్ట్ , అధ్యక్షురాలు, ఎన్,రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, టి రాధాకుమారి, కోశాధికారి, జి పద్మ విలేకరుల సమావేశంలో, డిమాండ్ చేశారు. పుల్లంపేట కోనయ్యగారి పల్లి అంగన్వాడి సెంటర్, టీచరు గంగా బాయ్‌ని, కోడూరు, వెంకటేశ్వరపురం, టీచర్,ఉషారాణి, సిడిపిఓ, ఏసిడిపిఓ, నానా దుర్భాషలాడటం, ఉమ్ము ,వేయడం, మెమోలు తీసుకోవాలని బెదిరించడం, ఆందోళనతో, ఆత్మహత్యా యత్నాలకు పాల్పడడం, యూనియన్ నాయకులు, ధైర్యం చెప్పి ఓదార్చడం జరిగిందని తెలిపారు. కోనయ్య గారి పల్లి, ఆయా , గర్భిణీ, అత్యవసరంగా, ఫోన్ ద్వారా,సూపర్వైజర్ పర్మిషన్ తో, ప్రైవేట్ హాస్పిటల్ డెలివరీకి అడ్మిట్ అయింది. మేటర్నిటీ లీవులు ఉన్న, బంధువును, ప్రత్యామ్నాయంగా, ఆయాగా నియమించుకున్న, పిల్లలకి ఎటువంటి లోటు లేకపోయినా, రిజిస్టర్లో, సిడిపిఓ సంజయ్ సి, ఇవ్వాలని,రాసిపోయింది. అందరి ముందు, దుర్భాషలాడింది.అదేవిధంగా, ఓబనపల్లెలో, టీచర్ కళావతి, ఆయా, సువార్తమ్మ, స్కూలులో వర్షపు నీళ్లు వచ్చిన,తలుపు పోతే, మీరే తెచ్చేసుకోవాలని, ఆదేశించిపోయారు. గ్రామంలో కర్మకాండలో ఉన్నప్పుడు, హాస్పిటలకు, పిల్లల పోతే, తల్లిదండ్రులు పంపకపోతే, ఆయాకు, టీచర్లకు, మేమోలిచ్చారన్నారు.ఎవరైనా బాధితులు, ఫిర్యాదు చేయకపోయినా, గిట్టని వారు, ఆకాశ రామన్న ఉత్తరాలు రాస్తేను, విచారణ లేకుండా, మెమొలిస్తూ, ఆందోళనకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బియ్యము, కందిపప్పు, నూనెలు, ఇవ్వకపోయినా, ఇంట్లో వస్తువులు తెచ్చి, పిల్లలకు వండి పెడుతున్నారని, సరుకులు, సరఫరా చేయకపోతే దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. సిడిపిఓ, తిరుపతిలో నివాసం ఉంటూ, ఎప్పుడో ఒకసూరి వచ్చి, అంగన్వాడి వర్కర్లు ఆయాలపై, తమ, ప్రతాపంచూపి,వేధించడంపైఅధికారుల మెప్పుకొందటం జరుగుతుందని తెలిపారు. వీరిని వెంటనే బదిలీ చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తక్కువ గౌరవేతనంతో పని చేసే వర్కర్లు, ఆయాలను, వేధించడం, సమస్యలు పరిష్కరించకపోవడం, నిరసనగా, ఈనెల 9వ తేదీ గురువారం, ఐసిడిఎస్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు, నాయకుల ప్రకటించారు. ఈ కార్యక్రమంలో, బాధితులు, ఉషారాణి, గంగా బాయ్, పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఎక్సిబిషన్ ఆన్ వాల్యూపై ప్రదర్శన



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు మంగళవారం ఎం.బి.ఏ విద్యార్థులు ఎక్సిబిషన్ ఆన్ వాల్యూ అను అంశంపై ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ అంశాలపై వివిధ విద్యార్థులు అధ్యాపకుల్లో నైతిక సూత్రాలు,జీవన నైపుణ్యాలు సామాజిక బాధ్యతనుపెంపొందించే లక్ష్యంతో విలువపై ఎగ్జిబిషన్ ని ఆలోచింపజేసేలా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.ఈ ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల సృజనాత్మక ప్రదర్శనలు, పోస్టర్లు వ్యక్తిగత వృత్తి జీవితంలో విలువల ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ప్రాజెక్టలను విద్యార్థులు ఇందులో ప్రదర్శించారన్నారు.విద్యార్థులలో సామాజిక నైపుణ్యంలో గల విలువలను పెంపొందించడానికి,వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మరియు ప్రభావవంతమైన నిపుణులుగా తీర్చిదిద్దడానికి ఈ ఎగ్జిబిషన్ ఆన్ వాల్యూ ఒకమంచిఅవకాశమని,సమగ్రఅభివృద్ధిని పెంపొందించడంలో ఇటువంటి సంఘటనలు చాలా ముఖ్యమైనవన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఇంటర్నేషనల్ శ్రీమంత బసు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్,డాక్టర్ కమల్ బాషా,విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కడప డిఎస్పిని సత్కరించిన గ్రామ సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప డిఎస్పి వెంకటేశ్వర్లును లింగపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి ఘనంగా సత్కరించారు. మండలంలోని లింగంపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి వెంకటేష్ కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ను తన కార్యా లయంలోమర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయనమంగళవారం మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదినాన గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని సూచించినట్లు తెలియజేశారు

# దివ్యాంగులకు దేవాలయం వెలుగు ప్రత్యేక పాఠశాల

**– వీల్ చైర్స్ చేతికర్రలు అందజేసిన ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్ ఆదేశాల మేరకు వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగుసంస్థఆవరణంలోచిప్పిలిలో నివాసం ఉంటున్న ఎస్.రమణమ్మ అనే దివ్యాంగురాలుకు వీల్ చైర్ అందించారు.అదేవిధంగా తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశం మేరకు కురబలకోటలోనివాసంఉంటున్న కడప బాబా ఫక్రుద్దీన్ అనే దివ్యాంగునికి వీల్‌చైర్అందజేశారు.అలాగేబి.కొత్తకోటలోనివాసం ఉంటున్న డి.ఓబులేసు అనేదివ్యాంగునికిచంక కర్రలను వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి అందజేయడం జరిగింది.ఎంతో సేవ దృక్పథంతో ఈ ఉపకరణాలను అందించినందుకు ఎస్.రమణమ్మ,కడప బాబా ఫక్రుద్దీన్ డి.ఓబులేసులు ఉదయ్ మోహన్ రెడ్డి,భాగ్యలక్ష్మిలకి కృత్ణతలు తెలియజేశారు.



# గృహ నిర్మాణం లేఔట్లలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప 6 నెలల కాలంలో జిల్లాలో 4800 ఇండ్లు పూర్తి



**రాయచోటి టౌన్,గాలివీడు, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని అన్ని లేఔట్లలో గృహ నిర్మాణ పూర్తికి మరియు మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తోందని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లబ్ధిదారులతో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా నందలి హౌసింగ్ లేఅవుట్లలో ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించడానికి మంగళవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు కు స్టేట్ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్‌చామకూరిస్వాగతంపలికారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ లేఔట్లలో ఉన్న ఇండ్ల నిర్మాణ ప్రగతి, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలలో వారు చర్చించుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన పిదప గృహ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు సమీక్షించడం జరిగిందని ఈ ఆరు నెలల కాలంలో జిల్లాలో దాదాపు 48 పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండికి వివరించారు. అనంతరం రాయచోటి మండలం దిగువ అబ్బవరం, ఏపీ మోడల్ స్కూల్ వద్దనున్న లేఅవుట్లు, అలాగే గాలివీడు మండలం గుర్రాల మిట్ట ఉర్దూ పాఠశాల ఎదురుగా ఉన్న హౌసింగ్ లేఅవుట్ లను జిల్లా కలెక్టర్ మరియు గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా లేఔట్లలో మంజూరైనఇండ్లు ఎన్ని, పూర్తి చేసుకున్నవి ఎన్ని, ప్రగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలు ప్రస్తుతం పూర్తి చేసుకుని గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న గృహాలు ఎన్ని తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా లే అవుట్ లలో ఇంటర్నల్ రోడ్లు, అప్రోచ్ రోడ్ల పరిస్థితి, లేఅవుట్ మొత్తం విద్యుత్ సౌకర్యం ఉందా, విద్యుత్ సౌకర్యం కల్పించిన గృహాలు ఎన్ని ఇంకను కల్పించాల్సినవి ఎన్ని, త్రాగునీటి పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. స్థానికంగా నివాసం ఉన్న లబ్ధిదారులతో సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్య, అంతర్గత రోడ్ల సమస్యలను లబ్ధిదారులు గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి మరియు కలెక్టరుకు వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప గృహ నిర్మాణాలకు అత్యధికప్రాధాన్యతనిచ్చి డిసెంబర్ లోగా రాష్ట్రంలో లక్ష ఇళ్లు పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం జరి గిందన్నారు. లేఅవుట్లలోమౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని త్వరలోనే నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసు కోవాలని బిల్లులుకూడాత్వరితగతినచెల్లిస్తున్నట్లు వివరించారు. అనంతరం వివిధ అంశాలలో లబ్ధిదారుల సమస్యల పరి ష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివయ్య, ఈఈలు, డిఈలు, ఏఈలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తి భవిష్యత్‌కు నాంది

– వారాహి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన అరవ శ్రీధర్ ,సాయి వికాస్ రెడ్డి





**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవచ్చని ముక్కా సాయి వికాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం పెనగలూరు మండలం, జడ్పిహెచ్ స్కూల్ గ్రౌండ్ నందు, యర్రం శెట్టి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు గొబ్బూరు హరికృష్ణ మరియు పెనగులూరు యువత ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసి మంగళవారం వారాకి క్రికెట్ టోర్నమెంటును ప్రభుత్వ విప్,రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,టిడిపి యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముక్కా సాయి వికాస్ రెడ్డి,అరవ శ్రీధర్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఓడినవారు రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెనగలూరు మండలంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలలో ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొని క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలన్నారు. క్రికెట్ పోటీలలో గెలుపొందినవారికి మొదటి బహుమతిగా 50,000 రెండవ బహుమతిగా 20,000 క్యాష్ మనీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శితాతంశెట్టినాగేంద్ర,గుత్తి నరసింహ ,ఎన్డీఏ కూటమినాయకులు,అభిమానులు పాల్గొన్నారు.




# కుప్పంలో పరిశ్రమల అభివృద్ధికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన

హాజరైన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో బిజీబిజీగా గడుపుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నియోజకవర్గంలో పలు పరిశ్రమల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు యం. షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. నూతన పరిశ్రమలు వెల్లువెత్తు తున్నాయన్నారు. ముఖ్యంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువమంత్రి నారా లోకేష్ సారధ్యంలో అభివృద్ధిలో ఏపీ దేశంలో అగ్రగామిగా నిలుస్తుందనిఆయనధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలోచిత్తూరుఎంపీదగ్గుమళ్లప్రసాద రావు,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించిన తహసిల్దార్ భీమేశ్వరరావు



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని అగ్రహారం, యర్రగుంట్ల పల్లి గ్రామ రెవెన్యూ సదస్సు అగ్రహారం పంచాయతీలో యల్లెల వారి పల్లిలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది. యర్రగుంటపల్లి అగ్రహారం కూటమి నాయకులు అగ్రహారం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు నాగప్ప గారి వెంకట రమణారెడ్డి, టిడిపి పీలేరు మండల మాజీ అధ్యక్షులు నాగప్ప గారి అమర్నాథ్ రెడ్డి, ఎర్రగుంట్ల పల్లి నాయకులు, పీలేరు మండలం ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, దిన చంద్రారెడ్డి, ప్రభాకర రాజు, రెడ్డి శేఖర, అగ్రహారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రాజుతో పాటు సర్వేయర్, కిరణ్మయి, అగ్రహారం వీఆర్వో ఇమ్రాన్ లతోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 6 నుండి సాయంత్రం ఐదు వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలు, ఇతర సమస్యలు అర్జీల రూపంలో తహశీల్దారు కు అందజేశారు. పిజిఆర్ఎస్ వెబ్సైట్లో నమోదు చేసి అర్జిదారులకు రసీదులు ఇచ్చారు. తహశీల్దార్ మాట్లాడుతూ మీ గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించుటకు కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని త్వరలో మీ సమస్యలు పరిష్కారం అవుతావని రైతులకు తహశీల్దార్ అన్నారు.


# ముఖ్యమంత్రిని కలిసిన తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మంగళవారం ఉదయం కలిసిన సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మండల క్లస్టర్ ఇన్చార్జి దారపునేని దశరధ రామానాయుడు , పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు ముఖ్యమంత్రిని కలిసి మండలంలోని పలు సమస్యలను వివరించడం జరిగిందని వారు తెలిపారు మండలంలోని మాచుపల్లి నుండి ఖాదర్ బంగ్లా బ్రిడ్జి గురించి వయా కడప నుండి పోరుమామిళ్ల బ్రిడ్జి నిర్మాణం కొరకు ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు మండలంలోని పలు సమస్యలపై ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం దళవాయ పల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ రబీకు సంబంధించిన ఈ పంట నమోదు రైతులందరూ కూడా చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ రైతులందరూ కూడా పకృతి వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పడం జరిగింది. ప్రతి సోమవారం మండల ఆఫీసు నందు పకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనఅమ్మకంజరుగుతుంది. మీకుటుంబానికిసంబంధించి కూరగాయలు ఆకుకూరలను పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించుకొని తినడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం లో ద్రవ జీవామృతం ఘనజీవామృతం కషాయాలు వాడడం వలన పురుగులు, తెగుళ్లను నివారించుకోవచ్చు ఈ విధంగా చేయడం వలనఖర్చులుతగ్గించుకొనిఆదాయాన్నిపెంచుకోవచ్చుఅని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రెడ్డి ప్రియ,సుజాత రైతులు పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బ్రాహ్మణపల్లి గ్రామంలో జాతీయ సేవా పధకం ప్రత్యేక శిబిరం

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పధకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. నాల్గొవ రోజు మంగళవారం అనగా 07 జనవరి న గ్రామంలో "కిచెన్ గార్డెన్ కార్యక్రమం" నిర్వహించారు అనంతరం "చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన" నిర్వహించారు. నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్ తయారు చేసారు . ఇందులో భాగంగా నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న నేలను చదును చేసి పాలకూర, గోంగూర, తోటకూర, బెండకాయ , చిక్కుడు, గోరు చిక్కుడు, కాకరకాయ, ముల్లంగి విత్తనాలను నాటారు. అనంతరం నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అతి సులువుగా రాగి, జొన్నలు మొదలగు ఇతర చిరుధాన్యాలతో కేక్ లను తయారీ విధానాలు స్వయంగా తయారు చేసి చూపించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు ఇంజనీర్ నజ్మా మాట్లాడుతూ ఇటువంటి చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు, పోషకాలు గ్రామస్థులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా బయట దొరికే కేక్ లతో పోలిస్తే కళాశాల వారు మైదా



లేకుండా చిరుధాన్యాలతో తయారు చేసిన కేక్ చాలా రుచిగా సులభమైన పద్దతిలో ఉందని కొందరు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాసెసింగ్ యంత్రాలు, సౌకర్యాలు చూడుటకు, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనుటకు గ్రామస్థులను కళాశాలకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మాడూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



చాపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మడూరు,అన్నవరం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి మ్యాగీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరము ఎంఏవో మాట్లాడుతూ పసల్ బీమా యోజన పథకం కింద రబీలో వేసిన పంటలకు జనవరి 15వ తేదీ వరకు ప్రభుత్వ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవడానికి గడువు పొడిగించబడినది కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రవిలో వరి వేసే రైతులు నారు పోసుకోవడానికి ముందే విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే నారుమడిలో అలాగే ప్రధాన పొలంలో నాటిన తర్వాత వచ్చే చీడపీడల నుంచి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు. రైతులకు పంట మార్పిడి కాలానుగుణ వరి రకాల మీద ఎంపిక మీద అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వీఐఏలు పి లక్ష్మణ్ పి శ్రీలత, రైతుల పాల్గొన్నారు.

# చిత్రలేఖన పోటీల ద్వారా యువతలో మార్పు తెచ్చే ప్రయత్నం చేసిన వివేకానంద ఫౌండేషన్

కలసపాడు, మేజర్‌న్యూస్ : దేశం అభివృద్ధి చెందాలన్నా, నిర్వీర్యం కావాలన్నా యువత పాత్ర ఎక్కువగా ఉంటుందని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి 162వ జయంతిని పురస్కరించుకుని వివేకానందుడికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలను పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ రానురాను యువతలో దేశభక్తి, ప్రకృతి పట్ల బాధ్యత కనుమరుగవుతున్నాయన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త పాలేటీ శివాజీ మాట్లాడుతూ చెడు అలవాట్లకు బానిసై ఎంతోమంది యువత విచక్షణ కోల్పోతున్నారన్నారు. తత్ఫలితంగా ప్రకృతిని, పంచభూతాలను దుర్వినియోగం చేస్తూ భవిష్యత్తును అంధకారం చేస్తున్నామన్నారు. ఎందరో మహానుభావుల త్యాగపలితమే మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా జీవనం అని మరచిపోయారన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో, యువతలో దేశభక్తిని, ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించేలా పదిహేనేళ్ల లోపు పిల్లలకు స్వామి వివేకానందుడి చిత్రాన్ని, పదిహేను నుంచి ముప్పై ఏళ్ళ లోపు యువతకు ప్రకృతిని రక్షించకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలను ప్రతిబింబించేలా చిత్రాలను గీయమని పోటీలు నిర్వహించమన్నారు. ఈ పోటీలలో రెండు విభాగాల్లోనూ కలిపి మూడువందల మంది పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వీరిలోంచి విజేతలను ఎంపికచేసి ప్రథమ, ద్వితీ



య, తృతీయ బహుమతి క్రింద 20,700 రూ.. నగదు బహుమతి, మెమెంటో, ప్రశంసా పత్రం,వివేకానందుని సాహిత్యం అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ప్రశంసాపత్రాన్ని మరియు వివేకానందుని సాహిత్యాన్ని అందజేశారు. తిరుపతికి చెందిన పర్యావరణ వేత్త పాలేటి శివాజీకి స్ఫూర్తి పురస్కారం ప్రదానం చేశారు. జిల్లా స్థాయి విజేతలు : జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి మహీదర్ రెడ్డి (టివిఆర్ స్కూల్), ద్వితీయ సుమలత (వివిఆర్ హైస్కూల్ ), తృతీయ లహరి (వివిఆర్ హైస్కూల్), **సీనియర్స్ విభాగంలో :** ప్రథమ నాగేంద్ర (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రొద్దుటూరు), ద్వితీయ దేవదాసు (కడప), తృతీయ ముత్యం (కడప). ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మురళీ, రమణ నాయక్, ఓబుల్ రెడ్డి, సనా శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాతకోట శ్రీనివాస రెడ్డి, వెంకట సురేష్, పెద్దిరెడ్డి, విజయ్, రాజశేఖరరెడ్డి, గీత, రామతులసి, మహేశ్వరి, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ మండల కేంద్రంలోని కొత్త బస్వాపురం రామాలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచార పరిషత్ కడప వారి ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించినట్లు పోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు తెలిపారు. సందర్భంగా ఉపన్యాసకులు చాపాడు వెంకటసుబ్బారెడ్డి ఉపన్యసిస్తూ శ్రీరాముడు ధర్మ స్వరూపుడు ఆదర్శ పురుషోత్తముడు అన్నారు. మానవ జీవితాన్ని సంస్కరించే మహాకావ్యం రామాయణం అన్నారు. సత్య ధర్మాలను ఆచరించిన శ్రీరాముడే మానవులకు ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ వీరాంజనేయులు ,వీరభద్రుడు వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవి రాఘవరెడ్డి, శ్రీనివాసులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అమర వీర జవానుల త్యాగాలను నిస్మరించటం తగదు

## మాజీ సైన్యక సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి రావు



కడప, మేజర్‌న్యూస్: కడప నగరంలో అభివృద్ధి సుందరీకరణ భాగంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ల విగ్రహాలను తొలగిస్తూ మున్సిపల్ అధికారులు ఆ స్థలంలో వేరే చిహ్నాలను ఏర్పాటు చేయడం సరికాదని జిల్లా సైనిక అధికారికి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం అందజేసినారు. మంగళవారం సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం ఎర్ముక్క పల్లి కూడలిలో తొలగించిన వారు మెమోరియల్ స్థూపంను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు మన దేశం భవిత కోసం శత్రు దేశాలతో పోరాడి ప్రాణత్యాగం చేసి అసువులు బాసిన వీర జవహనులకు గౌరవార్థం వారు మెమోరియల్ స్తూపాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం సైనిక సంక్షేమ అధికారి ఎండి. రజాక్ ఖాన్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అమరవీరుల స్తూపానికి ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పుల్లయ్య నాయుడు, సభ్యులు కే ఓబులేసు, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ పైనే ప్రజల నమ్మకం

## తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి జగన్ రెడ్డి

రాజుపాళెం,మేజర్‌న్యూస్ : గత ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ పైన ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని కడప పార్లమెంటరీ తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి అన్నారు మంగళవారం కొట్టాల గ్రామంలో పెద్ద ఎత్తున టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డు స్థాయిలో టిడిపిపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు ప్రజలకుపార్టీపై నమ్మకం ఉన్నందువల్ల స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తున్నారు అన్నారు సభ్యత్వం తీసుకున్న వారికి టిడిపి పార్టీ తరపున ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నం ద్యాల వరదరాజుల రెడ్డి సారథ్యంలో పార్టీ



బలోపేతానికి మరింత కృషి చేస్తామన్నారు సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలందరికీ అందేలా పాటుపడతామన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు శివారెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు జేఎన్టీయూ హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థులు దుస్తులు వితరణ

బ్రెయిలీ జీవితం – విద్యార్థులకు ఆదర్శం – జేఎన్టీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్




పులివెందుల, మేజర్‌న్యూస్ : అంధులలిపి ప్రదాత లూయి బ్రెయిలీ స్మారకోత్సవాలను పురస్కరించుకుని జేఎన్టీయూ హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆంగ్లఅధ్యాపకులు ప్రొఫెసర్ సాంబయ్య ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు దివ్యాంగులకు దుస్తులను వితరణగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ మురళి, ఆంగ్లఅధ్యాపకులు ప్రొఫెసర్ సాంబయ్య తదితరులు మాట్లాడుతూ జేఎన్టీయూ హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పేదవిద్యార్థులకు విద్యాబోధన, మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ, వికలాంగులకు, వ్యాధిగ్రస్తులకు, నిరుపేద విద్యార్థులకు, అనాథలకు ఎన్నో సందర్భాలలో చేయూతనిచ్చారని, ఈఏడాది బ్రెయిలీ దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు సహాయ సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈసందర్భంగా అంధవిద్యార్థిని రోజా, బ్రెయిలీ మహాశయుని గూర్చి కీర్తిస్తూ ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, జేఎన్టీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్, కళాశాల ఆచార్యులు వేణుగోపాల్ రెడ్డి, మురళి, సాంబయ్య, కళాశాల సిబ్బంది రామమునిరెడ్డి , కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


## వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పోస్టర్ విడుదల చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ



పులివెందుల, మేజర్‌న్యూస్ : వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పోస్టర్ ను మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జ్ సవితమ్మ తో టిడిపిమాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకుడు సారెడ్డిగంగాధర్ రెడ్డిలు ఆమె చేతుల మీదుగాలాంచనంగా విజయవాడలోని ఆమె కార్యాలయంలో ప్రారంభ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రొడ్యూసర్ సా రెడ్డి గంగాధర్ రెడ్డి, డైరెక్టర్ రఘు ఆధ్వర్యంలో చిత్రీకరించిన ఈ లఘు చిత్రం ప్రతి ఒక్కరూ అబ్బా టీవీ హరిప్రసాద్, యూట్యూబ్ ఛానల్లో చూడాలన్నారు. ఈ లఘు చిత్రంలో అనంతపురం అబ్బా టీవీ హరిప్రసాద్ కూడా నటించడం జరిగిందన్నారు. ఖాళీగా ఉన్న సమయాలలో మనసు ప్రశాంతత కోసం ఈ చిత్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి, గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిల్ము ఈనెల 15వ తేదీన మంత్రి సవితమ్మ జన్మదిన సందర్భంగా ఆమె చేతుల మీదుగా ఈ లఘు చిత్రాన్ని లాంఛనంగా పెనుగొండ లో ఆమె నివాసంలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం వెంకటరామిరెడ్డి, గంగాధర్ రెడ్డిలు ఆమెకు పూల మొక్కను అందజేశారు.

## దొంగ రిజిస్టర్ లను రద్దుచేసి పేదలకు పంపిణీ చేయాలి

కాశినాయన, మేజర్‌న్యూస్ : శ్రీ అవధూత కాశినాయన మండలం లోని సావిశెట్టిపల్లె గ్రామపంచాయతీ అక్కెం గుండ్ల గ్రామ రెవెన్యూ పొలంలో వందల ఎకరాల పట్టా ప్రభుత్వ భూములను ఇతర రాష్ట్రాల కు చెందిన వారు నకిలీ పత్రాలతో ఆక్రమణకు గురి చేశారని వాటిని రద్దుచేసి స్థానికులకు పంపిణీ చేయాలని సావిశెట్టి పల్లె టిడిపి నాయకుడు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సావిశెట్టి పల్లెలో అక్కెంగుండ్ల గ్రామ రెవెన్యూ పొలానికి సంబంధించి నిర్వహించిన రెవెన్యూ సదస్సులో గ్రామ ప్రజలతో కలిసి తాసిల్దార్ వెంకటసుబ్బయ్యకు వినతి పత్రం అందించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న వారికి కాకుండా ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాలు,ఇతర మండలాలకు చెందిన వారు అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకొని దౌర్జన్యం చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారి పేర్లపై నమోదు అయిన భూములను రద్దుచేసి వెంటనే సాగులో ఉన్నవారికి పంపిణీ చేయాలని వారు



డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితీశ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే విజయమ్మ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ 70వ జన్మదిన వేడుకలు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: కందుల విద్యా సంస్థల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరీ 70వ జన్మదిన వేడుకలు కెయస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీలోని కెఓఆర్ఎం ఆడిటోరియంలో సాంస్కృతిక, కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కెఎస్ఆర్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల(ఎ) కె.ఎల్.ఎమ్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యొక్క కరస్పాండెంట్‌గా, శ్రీ కందుల ఒబుల రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ యొక్క ఉపాధ్యక్షురాలు, కోశాధికారిగా సేవలందిస్తూ, సంస్థలకు డైరెక్టర్‌గా పనిచేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు, సేవా తత్పరత కలిగిన మనిషిగా కడప జిల్లాలోని అనేక ఆలయాల నిర్మాణానికి లక్షలాది రూపాయలు విరాళంగా అందించారు, వందలాది విద్యార్థులకు విద్యా స్కాలర్‌షిప్ లను అందించారనీ ఈ సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కెయస్ఆర్ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ విఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ అధ్యాపక, బోధనేతర సిబ్బంది, సమాజం పట్ల మీ నిబద్ధత, సేవా తత్పరత చిరస్మరణీయం అన్నారు. సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా,సామరస్య వాతావరణాన్ని పెంపొందించే నాయకత్వం, సమాజం పట్ల మీ ఔదార్యం, పరోపకార గుణం ఎంతో మంది జీవితాలను స్పృశించిందని ఈ శుభ సందర్భంగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్‌లోనీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.ఎన్. ప్రసాద్, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతిలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయ ఆంజనేయ స్వామి పూజలు

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక గొందిపల్లి గ్రామం నందు ఉన్నటువంటి చిన్న గొందిపల్లెలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టించి 40 రోజులు భక్తిశ్రద్ధల తో కఠినమైన దీక్ష ను పూర్తి చేసుకొని మంగళవారం 41వ రోజు గడియారం కిరణ్ కుమార్ శర్మ చే స్వామివారికి అభిషేకము, హోమము తదుపరి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి పాల్గొన్నారు.అనంతరం మొయిల్ల చెరువు, మబ్బు చింతలపల్లి, వేముల, గిడ్డంగి వారి పల్లి కి చెందిన కోలాట బృందాలు పాల్గొని గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో కార్యనిర్వాహకులు సర్పంచ్ దేవన నారాయణమ్మ, రామాంజనేయులు, ముసలయ్య, పెద్ద పుల్లయ్య, నాగాంజనేయులు, సదాశివుడు, అచ్చివెల్లి, కిట్టయ్య,ఓబులేసు,బీసీ సెక్రెటరీ గంగాధర యాదవ్ చుట్టుపక్కల గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి వైద్య విభాగ రాష్ట్ర కార్యదర్శి వైయస్ అభిషేక్ రెడ్డి మృతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్ రెడ్డి సమీప బంధువు, వైఎస్ ప్రకాష్ రెడ్డి మనుమడు వైయస్. మదన్‌మోహన్ రెడ్డి కుమారుడు వైఎస్ అభిషేక్‌రెడ్డి మృతి చెందినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లోని ఏఐజి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై వైకాపా శ్రేణుల్లో అనిశ్చితి నెలకొంది. లింగాల మండల ఇన్చార్జిగా వైకాపా తరపున 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పనిచేశారు.

## ఓవర్ స్పీడుతో కార్ అదుపుతప్పి కరెంట్ స్తంభానికి ఢీ



గోపవరం, మేజర్‌న్యూస్: బద్వేల్–నెల్లూరు జాతీయ రహదారి ద్వారక నగర్ దగ్గర ఎపి 02 సిడి 3088 నెంబర్ గల మారుతి సియాజ్ అదుపుతప్పి కరెంట్ స్తంభానికి డీ కొనడంతో స్థంభం విరిగి కారుపై పడింది. అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయాలతో బయట పడ్డారు.విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు, రూరల్ సిఐ నాగభూషణం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడినవారి వివరాలు తెలియాల్సివుంది.

## NAME CHANGE

I PEDABALLE SOWJANYA KUMARI (old name) W/o. PEDABALLE PRATHAPA REDDY R/o. D.No. 42/468, CO-OPERATIVE COLONY, KADAPA-516001 have change my name from PEDABALLE SOWJANYA KUMARI(old name) to RAMANA SOWJANYA KUMAR I(New name) Henceforth I may called as RAMANA SOWJANYA KUMARI


## శ్రీతూర్పు వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని శ్రీ తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయంలో డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ సహకారంతో శ్రీ రంగనాథ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయంలోని ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు , మందు పిచికారి చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణ ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఈ ఆలయ సేవా కార్యక్రమంలో డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ సీఈవో అల్లం రంగనాయకులు రాయల్, కన్వీనర్ మేడం దినేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ, శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం నందు సజ్జ పంట పై రైతులకు అవగాహన సదస్సు

**మండలవ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్**




కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం రాజుపాలెం గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ సజ్జ పంటల సాగు చేసుకునే రైతులకు యాజమాన్య పద్ధతుల గురించి తెలియ జేస్తూ కత్తెర పురుగు, శనగ పచ్చ పురుగు మరియు వెర్రి కంకి తెగుళ్ల నివారణ పద్ధతులు పై అవగాహన కల్పించారు. ఇంకా అనేక విషయాలను వివరిస్తూ రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బి. శివ, గ్రామ పంచాయతీ పరిదిలోని రైతులు, వ్యవసాయదారులు పాల్గొన్నారు.

## కాల్వలు లేక మురుగు కదలక దుర్వాసన



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు హరిజనవాడలో మురుగు కాల్వలు లేకపోవడంతో నీరు రహదారి పై పారుతుంద్ని దుర్వాసన రావడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నార్ను అధికారులు ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కారానికి చోరవ చూపి మురుగు కాల్వలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నార్ను ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక నాయకులు స్పందించి హరిజనవాడలో నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చెందడం జరుగుతుంది.

## గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక

**అధ్యక్షుడిగా ఎస్.అన్వర్ బాషా, ఉపాధ్యక్షుడిగా జి.శ్రీనివాసులు**



చెన్నూరు, మేజర్‌న్యూస్ : చెన్నూరు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం కమిటీ ఎన్నికను మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు నేతృత్వంలో జరిగిన ఎన్నికలో గ్రేడ్-1 నుంచి గ్రేడ్-6 వరకు పంచాయతీ కార్యదర్శులు పాల్గొని గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా షేక్ అన్వర్ బాషా,ఉపాధ్యక్షుడుగా గోపవరం శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీగా పి.ప్రసాద్ రెడ్డి,ట్రెజరర్‌గా షేక్ గౌస్ బాషా, మహిళా కార్యదర్శిగా ఎల్.సుప్రియ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులను ఎంపీడీఓతో పాటు పలువురు సంఘ సభ్యులు అభినందించారు.

## ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల ఏపీటీఎఫ్ రీజియన్ వారి ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ హై స్కూల్ కలసపాడు, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ టేకురుపేట, జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఐత్రం పేట, జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ గోవిందాయపల్లి, ఎంపీ యుపిఎస్ పులివీడు స్కూల్ లలో పదవ తరగతి విద్యార్థులకు అట్టలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో లక్ష లీటర్ల ఓవర్ హెడ్ త్రాగునీటీ ట్యాంకును నిర్మించాలి

**జిల్లా పరిషత్ సీఈవో ఆలయ అధికారుల వినతి**



చక్రాయపేట, మేజర్ న్యూస్: గండి క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం లక్ష లీటర్ల ఓవర్ హెడ్ త్రాగునీటి ట్యాంకును జిల్లా పరిషత్ నిధులతో నిర్మించాలని ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓబులమ్మ కు వినతి పత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి అందుకు తగ్గ నివేదికను తెప్పించుకొని సహకరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామి ఆలయ మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి సూపరిండెంట్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు రూ.20 వేలు ఆర్థిక సాయం




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు బూచుపల్లి మధుసూదన్ రెడ్డి (చిన్న రంగాపురం) తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూచుపల్లి మధుసూదన్ రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట సర్వోత్తమ్ రెడ్డి రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కడప జిల్లా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణం కడప రోడ్డు నందుగల మైదుకూరు మండల అగ్రికల్చర్ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి 2025 సంవత్సరం క్యాలెండరును మైదుకూరు డివిజన్ అగ్రికల్చర్ ఎడిఏ యం.కృష్ణమూర్తి, వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త యం. బాలకృష్ణ, మైదుకూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ పి. లక్ష్మీ ప్రసన్న, వనిపెంట కెవికె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్, న్యాయవాది, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి ఎ.వి.శివరాంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉన్నదని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి నాయకులు రైతాంగ సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ పంటలకు సంబంధించిన సమస్యలను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తూ, అదేవిధంగా రైతుల భూమి సమస్యలను రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి చాలా బాగా పనిచేస్తూ ఉన్నారని, రైతు సంఘం లాంటి సంఘాలు ఉండడం వలన అధికారుల మైన మేము కూడా సమస్యల పరిష్కారానికి తొందరగా, జాగ్రత్తగా పనిచేసే దానికి అవకాశం ఉంటుందని, రైతు సంఘం ఆధ్వర్యంలో తీసుకువచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి రైతుల అభ్యున్నతికి పాటుపడతామని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుముగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, సిరిగిరి బాలసుబ్బయ్య, ఆదిలక్ష్మి పెస్టిసైడ్స్ ప్రొప్రైటర్ కె.ఓబులేసు, రైతు సంఘం నాయకులు నల్లపురెడ్డి సుబ్బారెడ్డి, కొట్టే రామ్మోహన్, రైతులు ధన పాల నారపు శెట్టి, కె.. పోతులూరయ్య, బి.పి. శ్రీధర్ , యం. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కాంగ్రెస్ మానస పథకం

## కూటమి పాలనలో ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీ అయింది - రు 3000 కోట్లు పెండింగా?

### ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిది. డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లి, మేజర్‌న్యూస్: కూటమి పాలనలో ఆరోగ్య శ్రీ అనారోగ్య శ్రీ కావడం శోచనీయం. పేదలకు కూడా ఉచితంగా మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో 2007 లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఈ పథకం బ్రహ్మాండంగా అమలయింది .కొన్ని లక్షల మందికి పునర్జన్మ ఇచ్చింది. దురదృష్ట వశాత్తూ టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. అనేక సందర్భాల్లో నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ క్రింద సేవలు నిలిపివేశాయ్. కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 7 నెలల కాలంలో నే నెట్ వర్క్ ఆసుపత్రుల అషోషియేషన్ 4సార్లు ప్రభుత్వానికి పెండింగ్ బిల్లులు చెల్లించని పక్షం లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామని నోటీసులు ఇచ్చాయ్. ప్రస్తుతం రు 3000 కోట్ల బిల్లులు పెండింగ్ లో వున్నాయి. దీని కారణంగా సిబ్బందికి జీతాలు చెల్లించలేక పోతున్నాం. మందులు, సర్జిక ల్స్, ఇతర పరికరాలు సరఫరా చేసినవారికి చెల్లించలేక పోతున్నాం. అందువల్ల ఈ నెల 6వ తేదీ నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తున్నా మని నోటీస్ ఇచ్చారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేక పోవడం గర్హనీయం. వెంటనే పెండింగ్ బిల్లులు రూ. 3000 కోట్లు చెల్లించాలని, నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేయకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ కూటమి ప్రభుత్వానికి సూచిస్తోంది.



# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

### తహసీల్దార్ సరస్వతీ



చెన్నూరు, మేజర్‌న్యూస్: ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తునట్లు తహసీల్దార్ సరస్వతి అన్నారు. మండలంలోని రాచినాయపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కానీ భూ సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో రైతుల ఇళ్ల వద్దకే వెళ్లి వారి యొక్క భూ సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తమ దృష్టికి వచ్చిన భూ సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం రైతుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్ సోమశేఖర్, సర్పంచ్ సొంట్టం నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల చేతుల మీదుగా

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండల టిడిపి సీనియర్ నాయకులు దేవ రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందిన సూర్య నేటి దినపత్రిక ముందుంది అన్నారు. సూర్య నేటి దినపత్రిక 2025 నూతన క్యాలెండర్‌ను పులివెందుల టిడిపి పార్టీ ఆఫీసులో ఆవిష్కరించారు. తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుక వెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుక వెళ్తుందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య నేటి దినపత్రిక ముందుందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మారెడ్డి భరత్ రెడ్డి, టిడిపి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి, రవితేజ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరు మండల సర్వసభ్య సమావేశం




మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ కె.వి. శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వాటర్‌కు సంబంధించి, ఆంగన్వాడి కేంద్రాలకు పిల్లలకు నీటి సమస్య లేకుండా మోటారు, వాటర్ ట్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారి తెలుపగా సభ్యులు వారి యొక్క సూచనలు తెలిపారు. అలాగే రైతుల సమస్యలపై వ్యవసాయాధికారి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సభ్యులు వారి యొక్క పంటనష్టాన్ని వివరించగా జనవరి 15వ తేదీలోగా పంటనష్టాన్ని వివరించవచ్చునని తెలిపారు. అలాగే అధికారులు, సర్పంచులు ఎంపిపిలు పాల్గొన్నారు.

# సుంకేసుల వక్కిలేటి కాలువ సమస్యను పరిష్కరించండి సారూ..

### సోషియల్ వర్కర్, రైతు గజ్జల మల్లారెడ్డి

ఖాజీపేట, మేజర్‌న్యూస్: రైతే రాజు... రైతు బాగుంటే దేశం బాగుంటుంది, అన్నదాతకు అండగా ఉంటాం అన్న మాటలు కేవలం నానుడికి కాకుండా ఆచరణలో చూపాలని, ఖాజీపేట నుండి సుంకేసులకి వెళ్ళే వక్కిలేటి కాలువ సమస్యకి పరిష్కారం చూపాలని సుంకేసుల గ్రామానికి చెందిన రైటైర్డ్ హెల్త్ ఆఫీసర్ , సోషియల్ వర్కర్ గజ్జెల మల్లారెడ్డి అధికారులని ప్రజాప్రతినిధులను కోరారు. మంగళ వారం నాడు నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ఖాజీపేట గ్రామం నుంచి సుంకేసుల గ్రామం వరకు సర్వే నంబర్లు 565 ,659ఎ కింద రెండు కిలోమీటర్ల దూరాన వక్కిలేరు కాలువ ఉన్నది. దీని వెడల్పు పది మీటర్లు. ఈ కాలువ 100 సంవత్సరాల పైన చరిత్ర గల కాలువ. ఈ కాలువపై రెండు గ్రామాలు బీచువారిపల్లి మరియు సుంకేసుల రైతులు ఆధారపడి ఉన్నారు. ఈ కాలువ పైన ఆయకట్టు దాదాపు 700 ఎకరాలు ఉన్నాయి. ఈమధ్య కడప మీడియం ఇరిగేషన్ వారు కాలువలో పూడిక తీశారు. కానీ దానివల్ల ఏమాత్రం రైతులకు ఉపయోగం కలుగలేదు. దీనికి నీటి గేజ్ పెట్టి కొత్తగా చెక్ డ్యామ్ నిర్మాణం నిర్మించి క్రిందికి వృధాగా పోవుచున్న నీటిని కాలువలోకి మళ్ళించుటకు దాదాపు 80 లక్షల రూపాయలకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కానీ ఇంతవరకు పనులు కార్యరూపం దాల్చలేదు. వక్కిలేరు కాల్వ పై కొందరు వ్యక్తులు చట్ట వ్యతిరేకముగా ఐదు చోట్ల అక్రమ నిర్మాణాలు చేపట్టి ఉన్నారు . వాటిని తొలగించుటకు నేను 2022 సంవత్సరంలో ఆగస్టు 23 తేదీన ఖాజీపేట తహసిల్దారుకి ఫిర్యాదును ఇవ్వగా ఇంతవరకు అడ్డంకులను తొలగించక కాలయాపన చేయుచున్నారు. అంతేకాక జూలై 17 2024వ తేదీన కలెక్టర్ గారికి స్పందనలో ఫిర్యాదు చేయగా వారు 60 రోజుల కాలవ్యవధిలో విచారించి రైతులకు న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ అప్పటి ఖాజీపేట తహసిల్దారు సరస్వతి కనీసము కాలువను పరిశీలించక కలెక్టర్ ఆదేశాలను గౌరవించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డయల్ యువర్ కలెక్టర్ ద్వారా 2024 నవంబర్ 10వ తేదీన మరియు 2024 డిసెంబర్ 18వ తేదీన కడప డిఆర్ఓలో కాలువపై ఫిర్యాదు చేయగా వారు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఖాజీపేట తహసిల్దారు మైదుకూరు కేసీ కెనాల్ డీఈ దీనిపై శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యాన్ని చూపుతున్నారు. వీరిద్దరి మధ్య సమన్వయం లోపించిన కారణంగా రైతులకు న్యాయం జరగడం లేదు. కాబట్టి జిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు ఈ కాలువ సమస్య పైన ప్రత్యేక దృష్టిని వహించి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుని ఇరు గ్రామాల రైతులకు న్యాయం చేస్తారని ప్రార్థిస్తున్నాను. కాగా గతంలో అప్పటి ఎమ్మార్వో రమణారెడ్డి 2023 జనవరి 12వ తారీకున సర్వే చేసి ఆక్రమణదారులకు ఆక్రమణలను తొలగించమని మూడుసార్లు నోటీసులు ఇచ్చి నన్ను ఆక్రమణదారులు ఇంతవరకు తొలగించక పోవడం దారుణం. ఈ సమస్యకి ఇప్పటికైనా పరిష్కారం చూపకపోతే ఒకప్పుడు అక్కడ కాలువ వుండేది అనే దుస్థితి కలుగుతుంది . కావున మా రైతుల మీద దయవుంచి ప్రజాప్రతినిధులు , కలెక్టర్ గారు మా కాలువ సమస్యను పరిష్కరించి మా పొలాలకు సాగునీరు అందించాలని వేడుకుంటున్నాము.



# ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి స్కూల్స్‌కి వాలీబాల్ పోటీలు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని జమ్మలమడుగు పట్టణంలో నియోజకవర్గ స్థాయిలోని స్కూల్స్ కీ వాలీబాల్ పోటీలు ఈనెల 9, 10తేదీలలో పి. ఆర్ హైస్కూల్ జమ్మలమడుగు నందు జరుగనున్నయని చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ సురేంద్ర తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కబడ్డీ పోటీల నందు 15 - 17 సంవత్సరాలలోపు స్కూల్ విద్యార్థులు అర్హులు పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు కాష్ ప్రైస్ మొదటి బహుమతి 5000 వేల రూపాయలు రెండవ బహుమతి 3000 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమం సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో చింతకుంట సురేంద్ర, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు 8886898483, 91009 95538 నెంబర్ల కు ఫోన్ చేసి వారి టీం పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

# దోమల నివారణకు ఫాగింగ్



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని కే.వేలమ వారి పల్లె వార్డు సచివాలయం నందు కమిషనర్ డి. రాముడు ఆదేశాలకు మేరకు మంగళవారం సాయంత్రం దోమల నివారణ చర్యలలో భాగంగా కే వేలమ వారి పల్లె వార్డు సచివాలయ నందు శానిటేషన్ సెక్రటరీ అయిన సుభాన్ ఆధ్వర్యంలో మునిసిపల్ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేశవ రావును కలిసిన తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ మంత్రి వర్యులు,రాజ్య సభ మాజీ సభ్యులు,ప్రస్తుతం తెలంగాణా ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు అయిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కే.కేశవరావును హైదరాబాద్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి కలిశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేశవ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా వున్నప్పుడు తులసి రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేసారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాజకీయాల గురించి, రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు గురించి చర్చించుకున్నారు.తులసి రెడ్డితో పాటు ఆయన సతీమణి అలివేలమ్మ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, విజయకుమార్, జేమ్స్ కూడా కేశవరావును కలిశారు.

# సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

### ఎస్.ఐ. చిన్న పెద్దయ్య



చాపాడు,మేజర్‌న్యూస్: రాబోయే సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ.చిన్న పెద్దయ్య తెలిపారు. మంగళవారం ఆయన గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ రాబోయే పొంగల్ పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరూ ఆర్కేస్ట్రా లేదా ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించవద్దని ఆదేశాలు ఇచ్చారు.

# వచ్చే ఏడాదిలో రెండు కొత్త కోర్సులు ఏర్పాటు

### రిజిస్టర్ అమరేంద్ర కుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలో వచ్చే విద్యా సంవత్సరంలో రెండు కొత్త కోర్సులైన ఆర్టిఫిషియల్ లెర్నింగ్ (ఎ-ఐ), మిషన్ లెర్నింగ్ (ఎం.ఎల్) కోర్సులను ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆర్జీయూకేటీ యూనివర్సిటీ రిజిస్టర్ అమరేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రీపుల్ ఐటీలను రిజిస్టర్ అమరేంద్ర కుమార్ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తో కలిసి పరిశీలించారు. అలాగే విద్యార్థులతో, అధ్యాపకులతో వేరు వేరుగా కలిసి విద్య బోధనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సెమిస్టర్ పరీక్షల్లో విద్యార్థులు అందరూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. అ దిశగా అధ్యాపకులు విద్య బోధన చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులు కూడ ప్రణాళిక బద్దంగా చదివి రెమిడియల్స్ లేని విద్యార్థులుగా నిలవాలని కోరారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో పియుసి-2 చదువుతున్న విద్యార్థులు ఏవరైనా పియుసి-1 ఫెయిల్ అయిన విద్యార్థులు ఉంటే అలాంటి విద్యార్థులకు ప్రతి రోజూ సాయంత్రం ఈనెల 20 వ తేది నుండి రెమిడియల్స్ తరగతి గదులు నిర్వహించి పరీక్షలకు పంపడం జరుగుతుందని చెప్పారు. పియుసి-2 పూర్తి అయ్యే సరికి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఇంజనీరింగ్ - 1లో చేరే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. విద్య పట్ల విద్యార్థులు నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. అధ్యాపకులు కూడ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందివ్వాలని సూచించారు. భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉండే ఆర్టిఫిషియల్ లెర్నింగ్, మిషన్ లెర్నింగ్ కోర్సులను ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. కొత్త కోర్సులు ఏర్పాటు కోసం పియుసి, ఇంజనీరింగ్ కరికులమ్ లో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, అకాడమిక్ డీన్, స్టూడెంట్ వెల్ఫేర్ ఢీన్, ఆర్థిక అధికారితో పాటు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అట్లూరులో దివ్యాంగ పింఛన్ల తనిఖీ



అట్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పెన్షన్ల తనిఖీ ప్రక్రియలో భాగంగా మంగళవారం అట్లూరు మండలంలోని కొండూరు, కుంభగిరి తంబలగొంది, ముత్తుకూరు పంచాయతీలలో 10000,15000 రూపాయల పెన్షన్ల తనిఖీని అట్లూరు పిహెచ్ సి డాక్టర్ టీం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీడీఓ భాస్కరబాబు, పంచాయతీ సెక్రటరీ లు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సిద్ధపడుతున్న సందర్భంగా పరీక్ష సామాగ్రీ అట్టల పంపిణీ కార్యక్రమంను మండలవిద్యా శాఖ అధికారి ఎస్కే మస్తాన్ వల్లీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మెర్సీమాలినీ ఆధ్వర్యంలో పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు. కె.కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఈనాటి విద్యలో నైతిక విలువలు పెంపొందించవలసిన అవసరం ఎంతైనా ఉందని అదే విధంగా తల్లి దండ్రులు పిల్లల భవిష్యత్ గురించిఇంటి దగ్గర చదివే విధంగా జాగ్రత్త వహించాలని కోరడమైనది. ప్రభుత్వము ప్రాథమిక విద్యా వ్యవస్థ ను అభివృద్ధి చేస్తే విద్యావ్యవస్థ గాడిన పడుతుందని కార్యదర్శి పి. కిరణకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు ఉపాధ్యాయులు, వెంకట సుబ్బయ్య, వీరారెడ్డి, వెంకటరామిరెడ్డి, భూపాలరెడ్డి, రమణమ్మ, కృష్ణవేణి, రమణారెడ్డి, ఓబయ్య, బాలసుందరం, జోజిరావ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేముల మండలం పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలో బుధవారం వేముల మండలం లోని మబ్బుచింతలపల్లె, వేల్పుల, రాచకుంటపల్లె, భూమయ్యగారిపల్లె సబ్ స్టేషన్, మెడికల్ కాలేజ్ పరిధిలో 33కేవి మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9-00 గంటల నుంచి సాయంత్రం 05-00 గంటల వరకు విద్యుత్ సరఫరా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ నిలిపివేయబడును అని వేముల మండలం ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నివాస గృహలకు మాత్రమే విద్యుత్ ఉంటుంది అని కావున రైతు సోదరులు సహకరించాలని మంగళవారం విజ్ఞప్తి చేశారు.

# మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవాలి

### డాక్టర్ స్వాతి సాయి



వేంపల్లె మేజర్ న్యూస్:ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్వాతి సాయి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఆవోప మహిళా విభాగ్ ఆధ్వర్యంలో మహిళల్లో పౌష్టికాహార ప్రాధాన్యత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని అనుసరిస్తూ పూర్తిగా కాలుష్యపు కోరల్లో చిక్కుకొని పోయిన ప్రస్తుత కాలంలో మహిళల యొక్క ఆరోగ్య పరిరక్షణ నిత్యజీవితంలో పౌష్టికాహార ప్రాధాన్యత ఎంతో అవసరం ఉన్నారు. మహిళల్లో మంచి ఆహారపు అలవాట్లతో పాటు శరీరానికి తగు వ్యాయామం ఉన్నచో అన్ని రకాల క్యాన్సర్లకు దూరంగా ఉండవచ్చునున్నారు. అంతేకాకుండా పరిసరాల పరిశుభ్రత పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప మహిళా విభాగ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, ఏఎన్ఎం తులసి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

– 11 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ మరియు బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు సోమవారం బెంగుళూరుకు చెందిన 24/7 ఏఐతో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. మొదటి హెచ్‌ఆర్ శ్రీ కన్య కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పనిగురించి వివరించారు.అనంతరం విద్యరులకు టెక్నికల్ రౌండ్ నిర్వహించి 87 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని చివరగా ఆపరేషన్స్ రౌండ్ నిర్వహించి 11 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నారు. ఎంపికయిన విద్యార్థులు ఎగ్జిక్యూటివ్ గా పనిచేయాల్సి ఉంటుందని వారికి రూ.3 నుంచి రూ.3.50 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుందని ప్లేస్మెంట్‌ఆఫీసర్‌కేదార్‌గౌరవ్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో 24/7 ఏఐ హెచ్‌ఆర్ శ్రీకన్య,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కుప్పం పర్యటనలో పాల్గొన్న కంచర్ల చింటూ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :**స్వర్ణకుప్పం పేరిట సీఎం చంద్రబాబు నాయుడు మూడు రోజులుగా సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్నారు.ఈ పర్యటనకు మదనపల్లి పట్టణానికి చెందిన మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుమారుడు టిడిపి యువ నాయకుడు కంచర్ల చింటూ హాజరయ్యారు.ఈ సందర్భంగా చింటూ మాట్లాడుతూ లేటు వయసులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడం యువ రాజకీయ నాయకులకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన సమర్ధతను ప్రత్యక్షంగా చూడడం సంతోషంగా ఉందన్నారు.ఆయన అనుభవంతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు.కుప్పం ప్రజలు ముఖ్యమంత్రిని కలవడానికి వేల సంఖ్యలో తరలివస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని,అదేతరహాలో మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు.ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిలుగాఎంపీ రఘునాథరెడ్డి, రాజ్యసభ సభ్యులు, రాజంపేట ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి , మండల ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.మండలంలో జరిగిన కార్యక్రమాలు, జరగబోయే కార్యక్రమాలు ఈ సమావేశం ఉంటుందని పత్రికా ప్రకటన విడుదల చేశారు.

# వడ్డెర ఓబన్న228 జయంతి వేడుకలను జయప్రదం చేయండి

వడ్డెర సంఘం నాయకుడు డేరంగుల చిన్న రెడ్డయ్య

**వీరబల్లి, మేజర్‌న్యూస్:** వడ్డెర ఓబన్న 228వ జయం తి వేడుకలను ఘనంగా నిర్వహిం చాలని ఆ సంఘం నాయకుడు దేరంగుల చిన్న రెడ్డయ్య పిలుపు నిచ్చారు. ఈనెల పదో తేదీ శనివారం స్థానిక మూడు మట్లి గ్రామం వడ్డేపల్లి ఈ వేడుకలను ఘనంగా నిర్వహిం చడ 0 జరుగుతుందని కావున మం డల ంలోని వడ్డర్లు పెద్ద ఎత్తున ఈ కార్యక్ర మంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# గిరిజనుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

– ఐటిడి ఎసేవలు చిట్వేలి మండలంలో అందడం లేదని ఆందోళన

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలో అనేక గిరిజన కుటుంబాలు ఉన్నప్పటికీ కూడా గిరిజన కుటుంబాల నివాసం ఉన్న గ్రామాలపై మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుపోతున్నప్పటికీ కూడా వాటి పరిష్కారానికి చొరవ చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి గత సంవత్సరం రోజుల నుండి మైలపల్లి పంచాయతీ రాజారెడ్డి ఎస్టీ కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు ఐసిడిఎస్ సెంటర్ పైన విద్యుత్ వైర్లు వెలుతున్నా యని పత్రికలలో వార్తలు వస్తున్న విద్యుత్ అధికారులు ప్రమాదం జరగని తర్వాత చూద్దాం అన్న రీతిలో ఉన్నారే తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని గిరిజన కాలనీవాసులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చిన్నపిల్లలు వెళ్లే ప్రాంతము ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత విద్యుత్ అధికారులు వహిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అలాగే గిరిజనుల అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఐటీడీఏ( ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ) లను ఏర్పాటు చేసింది దురదృష్టం చిట్వేలి మండల వ్యాప్తంగా ఐటిడిఎస్ సేవలు గిరిజనులకు సక్రమంగా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఎప్పుడు ఐటిడిఏ అధికారులతో ప్రాంతాలకు




రావడంలేదని తమకు ఐటిడిఏ కార్యాలయం ఎక్కడ ఉందని కూడా తెలియదని వారు తెలియజేయడం చూస్తే అధికారులు చిట్వేలి మండలంలో ఏ స్థాయిలో చర్యలు చేపడుతున్నారు అర్థమవుతుంది ఏది ఏమైనాప్పటికీ తక్షణమే జిల్లా స్థాయి ఉన్న తాధికారులు జోక్యం చేసుకొని చిట్వేలి మండలం లో గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని ముక్తకంఠంతో గిరిజన ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# శరవేగంగా రోడ్డు మరమ్మతులు



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** కడప టు రేణిగుంట ఎన్ హెచ్ ఎ ఐ రోడ్డు మరమ్మత్తు పనులను పర్యవేక్షించిన కుడా చైర్మన్ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ లు ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని గుంతలు లేని రోడ్డు ఉండాలని ఉద్దేశంతో సుఖ ప్రయాణానికి అనుకూలమైన రోడ్లు నిర్మాణమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు.అనంతరం కుడా చైర్మన్ మాట్లాడుతూ రోడ్డు నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే ఉండదని ,ఉన్నత ప్రమాణాలతో పనిచేయండి అని, సంక్రాంతి పండుగ లోపు రోడ్డు పూర్తి చేయాలని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చేర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఎన్ హెచ్ ఎ ఐ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,గుత్తినరసింహా,బత్తిన వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా

వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యంలో తాను నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం లోని తన స్వగృహంలో మంగళవారం రామాపురం మండలం రాచపల్లె పంచాయతీ, గంగనేర్ క్వార్టర్స్ కు చెందిన గాలివీటి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి రమేష్ కుమార్ రెడ్డి ని దుశ్యాలవాలతో సన్మానించి, పూలమాలలు, పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. తనపై ప్రేమ అభిమానాలతో తనను నమ్ముకున్న కార్యకర్తలకు తాను రుణపడి ఉంటానని, వారిని నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని రమేష్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలియజేశారు. తాము అధికారంలో ఉన్న, లేకపోయినా నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు వారి కష్టనష్టాల్లో పాలుపంచుకుంటానని రమేష్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, వివిధ మండలాల నుంచి వచ్చిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ ఆపరేటర్ పై అధికార పార్టీ నాయకులు దాడి

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పంచాయతీలో ఈవో గురు మోహన్ ప్రమేయంతో అధికార పార్టీ నాయకులతో పంచాయితీలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ రమణ పై మంగళవారం కొంత మంది టిడిపి నాయకులు ద్వారా దుర్భా షలాడించి అతనిపై దాడికి దిగారు. వివరాల్లోకి వెళితే సర్పంచ్ హబీబ్ భాష చెప్పిన పనిని కంప్యూటర్ ఆపరేటర్ చేయడంతో రమణ పై ద్వేషం పెంచుకున్న ఈవో



గురు మోహన్ పరోక్షంగా టిడిపి నాయకులను రెచ్చ గొట్టి అతనిపై దాడికి దిగే విధంగా చేశాడు. కంప్యూటర్ ఆపరేటర్ సర్పంచ్ చెప్పిన పనిని చేయక పోతే అతని వద్ద నుంచి ఒత్తిడి వస్తుందని , అదే సమయంలో సర్పంచ్ చెప్పిన పనిని చేయొద్దని ఈవో వద్ద నుంచి ఒత్తిడి వస్తుందని ఇద్దరి మధ్య ఒత్తిడి తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న కంప్యూటర్ ఆపరేటర్ రమణ. అతనికి ఉద్యోగ భద్రత ఉండదనే భావనతోఇద్దరిమధ్యఒత్తిడితట్టుకోలేకపని చేయ వలసివస్తుందనిఎక్కువఒత్తిడి పెడితే నేను ఆత్మహత్య చేసుకుంటానని రమణ చరవాణి ద్వారా తెలిపారు.